

గూడు కోసం గువ్వలు
పులికంటి కృష్ణారెడ్డి

ఒకటి ... రెండూ ... మూడు"

ఒకదాని వెంబడి ఒకటి అన్నీ మిలమిలా మెరిసే తెల్లని పది నయాపైసల కాసులు ఘల్లుఘల్లుమని ఎడమచేతి లోనికి జారి పడుతూంటే, ప్రాగ్దిశాభాగాన సూర్యభగవానుడు పై కెక్కొద్ది విచ్చి వికసించే అరవిందములా వెలిగిపోతూంది బోయిన గురప్పతాత ముఖారవిందము!

"నాలుగూ ... ఐదూ ... ఆరూ ... ముప్పై!"

లెక్కపెట్టడం ఆగిపోయింది. పిడికిలి మూతబడింది. పిడికెడునిండా ముప్పై పదినయాపైసాలకాసులు మున్నూరు నయాపైసాలు! ... మూడురూపాయలు!! "మూడు రూపాయలు!" అని మరొక్కసారి సంతృప్తిగా తనలోతాను అస్పష్టంగా గొణుక్కున్నాడు గురప్పతాత. ఎక్కడెక్కడో, ఎవరెవరి జేబుల్లోనో భద్రపరచబడిన కాసులు తన చేతిలో రాలడానికి కారణం ... తన రామచిలుక! ఇంకిపోయిన బ్రతుకుబాటలో ఇగిరించిన మొలక!

తాత దృష్టి పంజరంవైపు మళ్లింది. మానవ సంస్కారానికి చిహ్నం—కృతజ్ఞతాభావం తాత మొగాన తొణికిసలాడుతూంటే పంజరం తలుపు తెరిచాడు పంజరములో ఒక ధ్యానం చేస్తున్న శుకం ఎగిరివచ్చి తాత ముంజేతిమీద వాలింది. ప్రతిఫలంగా బోసినోటి ముద్దును మోసుకొని లోనికేగింది. అంటే ఆ నాటి వ్యాపారం ముగిసిందన్నమాట!

—సర్కసు డేరా చుట్టూ వేసిన చారలచారల పరదాగుడ్డ మాదిరి ప్రహరీగోడ! ఆ గోడలోపల పెద్దమేడ! ఆ మేడలోపల గర్భగుడి! ఆ గుళ్లో గోవిందరాజస్వామి! ఆయన ఏడాదికొక్కసారి లేస్తారు. ఆయన లేవడానికి వారంరోజులు ముందుగానే గుడిముందర ఉన్న తేరు సింగారిస్తారు. వానకు తడిసి, ఎండకు ఎండి, "పులి గుండు" లా ఉన్న తేరు పేరంటానికి బయలుదేరే ముత్తయిదువులా పసుపుపూసి, కుంకుమబెట్టి, కమ్మలు, మాటీలు తగిలించుకొని వన్నెలు చిన్నెలు వారుకొంటుంది.

ఆ ఒక్కరోజు తప్ప మిగత దినాల్లో ఆరథము దీనజనాశ్రితకల్పవల్లి! ఆ నీడలో ప్రక్కన బీడులో, గూడు లేని గువ్వలు, తోడులేని అవ్వలు చేరుతుంటారు. తాడులేని బొంగారాలు గోలీలు ఆడుతుంటారు, ఆ ప్రక్కనే చిన్నచిన్న అంగళ్లు ఉంటాయి. అక్కడే గురప్పతాత అంగడి కూడ!

బలపరాతి విగ్రహంలాంటి రూపు, ఎప్పుడూ ఏదో వెదుకులాడే చూపూ, అనుభవంతో పండిన శిరోభాగాన్ని నుదిటిని వేరుచేస్తూ దట్టంగా మూడు విభూతి పట్టెలు, ఆ పట్టెల మధ్య పెద్ద కుంకుమబొట్టూ, మెడలో రుద్రాక్ష మాలలు, బూడిద గుమ్మడికాయంత తలగుడ్డ, చెంపలనిండుకు చేరదేసి కన్నులు గాడు-బారజేసి మీసాలు ... గురప్పతాతను చూస్తే ఏదో గురుతరమైనభావం కలిగి మంత్రముగ్ధులై ఎదుట నిలబడి పోవలసిందే! ......

ముందు నాలుగుమూరల తుండుగుడ్డ పరచుకొంటాడు. ఆ గుడ్డపైన ఓ యాభై కవర్లు వరుసగా పేరుస్తాడు. మనం అనుకుంటూవుంటాం బ్రహ్మ మన అదృష్టాలను పుట్టించినపుడే నొసట వ్రాస్తాడని! కానీ గురప్ప తాత జీవితానుభవాన్ని క్రోడీకరించి కరక్కాయసిరాతో కార్డుముక్కలమీద మానవుల జాతకాలు వ్రాసి ఆ కవర్లలో వుంచాడు. ఒక్కొక్క జాతకం విలువ పది నయాపైసలు! ప్రక్కన్నే పంజరం వుంటుంది. ఆ గుడ్డమీదనే ఒకమూల, చెదపురుగులతో స్నేహంచేసి, శీతాతప బాధలను సహిస్తూ అట్టమీద వెంకటేశ్వరుడు వాడిన పూలవెనుక వెలిగిపోతూ సాక్షీభూతంగా ఉన్నాడు. ఆయన ముందు ఓ బుడిగ హుండీ వుంది.

38—వ పేజీ చూడుడు

# గూడుకోసం గువ్వలు

"అదో బాబుగారొచ్చారు చూడు! మనసులోని మాట, మనసున్న చోటు! పలకవే చిలకా!" అంటూ గురప్ప పంజరం తలుపులు తీస్తాడు. ఎగిరి గంతేసి బాబుగారి భుజంమీద వాలుతుంది చిలుక. "శాస్త్రం చెప్పమంటే భుజంమీద సవారి చేస్తావేమే? .... హోహో! కానుక కావాలనా?" అంటూ బహు నైపుణ్యంతో తన 'ఫీజ్' సంగతి హెచ్చరిస్తాడు గురప్పతాత. 'కార్ కార్' మంటుంది చిలుక. ఆ వచ్చిన పెద్దమనిషి చిత్తయిపోయి, కిమ్మనకుండా వల్లెవాటు ముడి విప్పుతాడు. ఏది యిచ్చినా గ్రహించకుండా ఓ పది నయాపైసల కానును ముక్కుతో స్వీకరించి తన నిజాయితీ చాటుకుంటుంది చిలుక. ఆమీదట బుడిగ హుండీలో కాను జారవిడిచి తుండుగుడ్డమీది యాభై కవర్లలో ఏదో ఒకదానిని పట్టి బయటకు లాగి అంతటితో తన పని తీరిపోయినట్లుగ మరలా పంజరం చేరుకుంటుంది. ఆ కవరును గురప్పతాత అందుకుంటాడు. ఏభైయో పడిలో పడిన అతని కండ్లు గాలి భయానికి లోపలికి త్రోసిపెట్టిన దీగూడులోని దివ్వెల్లా వెలిగిపోతూంటే వానిని మరింత విస్తృతంచేసి ఆ జాతకాన్ని ఒక స్టైయిలో చదువుతాడు. అనుకున్న పని అవడం, సంవత్సరం తరువాత శోభయిన యోగం—ఇలాంటి అద్భుత విషయాలతో కూడుకొని ఉంటాయి ఆ జాతకాలు. జాతకుడు బహు ప్రజ్ఞాశాలియై ఈ విషయాలను స్వవిషయాలతో బహు చక్కగా సమన్వయించుకోవడం, సంతోషంగా వెళ్లిపోవడం యాంత్రికంగా జరుగుతూంటుంది. భావి జీవితాన్నిగురించి కలలు గనే మనస్తత్వం గల వ్యక్తులకు మనలో కొదువలేదు. కాబట్టే గురప్ప తాతలాంటి వ్యక్తులు గుట్టుగ కాలం వెళ్ళకొస్తున్నారు.

అతనికి ఉత్తరంగా నాలుగ్గాళ్ళ మంటపం దగ్గర గడియారంలోని పెద్ద ముల్లు ఇరవైనాలుగుసార్లు తిరుగుతుంది. భూమి తనచుట్టూ తాను ఒక్కసారి తిరుగుతుంది. ఈ పరిభ్రమణలో శ్రాంతింపవళ్ళు ఏర్పడుతున్నా యంటారు శాస్త్రజ్ఞులు. లోకమంతా ఈ భ్రమణకు లోనవుతూంటే, గురప్పతాత కూడ లయ తప్పకుండా తాళం వేస్తున్నాడు. గోవిందరాజస్వామి తేరు మురుగులో పగలు, దేవస్థానం ఆఫీసరు ఎదురుగా ఉన్న 'మహంత్ మఠం' అరుగుమీద రాత్రి గడిచిపోతున్నాయి. ఆనాడు భూభ్రమణ సగానికి సమీపించిందేమో, చీకటితెరలు లోకంమీద విరుచుకపడడానికి చిందులు త్రొక్కుతున్నాయి. గురప్ప తాత అంగడి మూట గట్టాడు. పంజరం చంకన బెట్టి తుండుగుడ్డ విదిలించి భుజాన వేసుకొని 'లేరా! రాముడూ పోదాం!' అన్నాడు. ఆమాట వినిపడడంతో 'పెద్దబాలశిక్ష' ముందర వేసుకొని కునికిపాట్లు పడుతూండిన రాముడు ఒక్క పరుగులో వచ్చి తాత చేయి పట్టుకొన్నాడు. తాత బయలుదేరాడు....

కన్నులు ఎర్ర కలువలు. చూపులువాడి తూపులు. మెలిదిరిగిన కండలు నునుపుదేరిన బండలు. కోర మీసాలు వాడి కోడి కత్తులు. ఉల్లిపొరను దూరపించే మల్లు జుబ్బా! పీటన్నిటిని కొట్టవచ్చినట్టు కనుపించే రక్తసిక్తమైనట్టున్న

27-వ పేజీ తరువాయి

లుంగీ కట్టు .... ఏమిటీ వేషం? ఎవ్వరీ తాత రంగస్థలంపై ఎదురుగా నిలబడిన ప్రతినాయకుడు? .... ఎవ్వరో మేతకై గూడు విడిచిన గువ్వల కోసం ఉరులొడ్డిన బోయ!

గురప్పతాత మానసాకాశంలో మబ్బెక్కింది. కొన్ని క్షణాలకు పూర్వమే అతనిలో కలిగిన సంతోషము, సంతృప్తి, ఆ మబ్బుల మాటున మాయమయి పోయాయి. అతడు మెల్లగా పంచ కొన కొంగులో కట్టుకొన్న మూట ముడి విప్పాడు. ఫలితంగా ప్రతినాయకుని చేతిలో పై మబ్బు చినుకుల్లా, పలపలా పడి పది నయాపైసల

---

"నిన్ను చూస్తే జనం హడలిపోతున్నారు. నీ లైసెన్సు రెండేళ్లు రద్దు చేస్తున్నాను." పోలీసు అధికారి ఉరిమాడు.

అనంతయ్య బిక్కమొహం వేసి "బాబూ! బాబు! ఆ పని చెయ్యకండి. దాని మీదేనా జీవితం అధారపడిఉంది" అని మొర పెట్టుకున్నాడు.

"నిజమే! రోడ్డు ప్రక్కన నడిచేవారి జీవితాలు కూడా దానిమీదే ఆధారపడి ఉన్నాయి." పోలీసు అధికారి నిర్దయగా అనేశాడు.

కె. బలరామయ్య (ఏలూరు)

---

కాసులు రాలాయి. అవి కాసులు గావు. ఆ ముసలివాని కన్నీటిరాసులు. ఒక్కసారి చేతిలోని డబ్బును, మరొక్కసారి తాత మొగాన్ని నిర్లక్ష్యంగా చూశాడు ప్రతి నాయకుడు.

" ఊ! మిగత!!" .... బాబు సొత్తు మడిగే దబాయింపు, ఇచ్చిపెట్టిన సొత్తును పుచ్చుకోవే దీమా కనబడుతూంది ఆ రెండు పలుకుల్లో. అవి ములుకుల్లా ముసలివాని గుండెను గ్రుచ్చాయి. ఆ బాధతో అసలే ముడుతలుబడ్డ అతని మొగం మరింత ముడుచుకపోయింది. కొంగులో రూకలవైపు, కొట్టవచ్చినట్లు మాట్లాడే ప్రతి నాయకుని వైపు దీనంగా చూశాడు తాత! కష్టార్జితాన్ని వదలుకోలేని చూపులు, ఆలస్యాన్ని సహించలేని తీక్షణ వీక్షణాలు ఒక్కక్షణం పోరాడుకొన్నాయి. ఆ పోరాటంలో 'ఛే!' అన్న సింహగర్జనలాంటి 'బాంబు' పడింది. తాత అదిరిపడ్డాడు. మరలా ఓ అయిదు పది నయాపైసల కాసులు ప్రతినాయకుడి చేతిలో రాలాయి.

కుడివైపు కోరమీసాన్ని ఎడమచేతి మునివ్రేళ్ళ మెలివేస్తూంటే అరచేతిలోని కాసులను తూకం వేసినట్లు అలా ఎగురవేసి, ఒక్క ఓర గంటి చూపును విసిరి పారవేసి, గొంతులో నుండి పుట్టిన నవ్వు వంత పాడగా విసవిస వెళ్లిపోయాడు ప్రతి నాయకుడు! తీమిటో వాడి వైఖరి? .... వానికంటే యముడే నయం. ప్రతి దినము ఇలా వేధించక తినకుండా ఒక్కసారిగ ప్రాణాలు తీసుకవెళతాడు.

సగండబ్బు పోయేసరికి సగం బలం కూడా గుంజకపోయిన ట్లయింది. 'ఏమిటీ అన్యాయం?... ఎందుకీ ఎడతెగని బంధం?'—అని ఆలోచిస్తూ ఒక్కక్షణం నిలబడ్డాడు గురప్పతాత. భూభ్రమణ ఆగలేదు. చీకటి విచ్చకత్తులు విసరడం మానలేదు. అవి అటూ, ఇటూ అన్న విచక్షణ లేకుండా ప్రసరించి తాత హృదయములోగూడ చోటు సంపాదించుకొన్నవి. అతని హృదయ సంక్షోభ ప్రగాఢతర మయింది. 'నువ్వుండవయ్యా! కాసేపు నిద్ర పోవాలి. రేపు ప్రొద్దున్నే వింటాలే నీ గోల!' అని ఏడుకొండలమీది వెంకటరమణుడు తాత చంకన మూటలో చల్లగా నిదుర పోతున్నాడు. 'నోరులేని దానిని. నేనేం చేయగలను?' అని చిలుక పలుకకుండా కూర్చుంది. రాముడు మాత్రం 'పోదాం! పద తాతా!!' అని చేయి బట్టి లాగాడు. తాత ఆలోచనా ప్రవంతికి అడ్డు తగిలింది.

ఆ 'మానవుడు' వెళ్లినవైపునుండి తన దృష్టిని పంజరంవైపు మరల్చాడు. పంజరములో చిలుక నిశ్చలంగా కూర్చొని ఉంది. అది నోరులేని గువ్వ!......

దాదాపు పన్నెండు సంవత్సరాల క్రిందట 'తిరుమలకొండ' అడవిలో తానూ, తన భార్య, పదమూడేండ్ల కూతురు ఒక చిగర చెట్టు క్రింద కూర్చుని అన్నం తింటున్నారు. ఆ చిగర చెట్టు కల్లంత దూరంలో ఓ నేరేడుచెట్టు. ఆ చెట్టు నిండా కలకలా మాగి నీలాలు పోదే నేరేడుపండ్లు. ఆ పండ్లు తింటూవుంది చిలుక! ఎక్కడ పొంచి ఉండిందో ఓ డేగ 'రివ్వు' మని దూకి చిలుకను తన్నుకొనిపో ప్రయత్నించింది. ఆ దెబ్బకు ఆ చెట్టులోని రెండు, మూడు పండ్లు, ఓ నాలుగైదు ఆకులు ఆహుతి అయ్యాయి. చిలుక గడగడ లాడుతూ తన సమీపములో పడింది. దానిని తీసుకొని ఆప్యాయంగా నిమురుతూ ఒళ్లంతా కళ్ళు చేసి చూశాడు. ఎక్కడో కాస్త గోరు గీసుకు పోయింది. ఆ గాయాన్ని గచ్చాకు, పుచ్చాకు పూసి నయం చేశాడు. ఆ చిన్న సహాయాన్ని మరువలేని చిలుక జీవితాన్నే తనకు అంకితం చేసింది. కట్టుకున్న భార్య, కన్న కూతురు తన్ను ఏకాకిని చేసి వెళ్లిపోయారు. తెచ్చుకున్న అల్లుడు చిత్రహింస పెడుతున్నాడు. కానీ నోరులేని పక్షి మాత్రం.....

తాత చిన్నప్పుడెప్పుడో సర్కసు చూశాడు. అక్కడ పులి, మేక కలిసి తిరిగాయి. కలలో కనుపించిని ప్రాణాలు వదిలే ఏనుగు సింహంతో కలిసి ఆడకొనింది. అవి కానుకు పడని జంతువు లయినా, కలిసి ఉండడానికి అలవాటు పడ్డాయేమో ఈ

వర్కానువాళ్ల భయంతో అని ఆనాడు నిర్ణయించి తన్ను తాను సమాధాన పరచుకొన్నాడు. తన నిర్ణయం తనకే ఎబ్బెట్టుగా తోచిందినాడు !

'అన్ని తెలువులు గల మనుష్యులకంటె, నోరు లేని జంతువులు మేలేమో !" అన్నది గురప్ప తాత జీవితానుభవాల తోరణాల మధ్య కట్టిన ఓ సుందర మందార పుష్పంలాంటి చక్కటి ఆలో చన !

"పద తాతా ! పోదాం !"—మళ్లీ రాముడు ముందుకు లాగాడు. విద్యుత్కాంతులు చీకటికి చిచ్చు పెట్టాయి. నాలుగు చక్రాల సైకిలు రిక్షామీద కృష్ణయ్య అంగడి కూడ ఇంటి ముఖం పట్టింది. తాత కాలుభారంగా పైకి లేచి అంత కంటె భారంగా ముందుకు పడింది. జీవితములో విసిగి వేసారిన ఓ ముసలి రూపం ముందుకు కదిలింది. ఆలోచనలు వెనక్కు తిరిగాయి—

చిత్తూరుజిల్లాలో ఓ మారుమూలపల్లె గురప్ప తాత జన్మస్థానం. దానిని 'పారకపల్లె' అంటారు. ఆపల్లె చుట్టూ పెట్టని కోటల్లా ఉన్న బోడి గుట్టల్లో పారకపుల్లలు విరివిగా లభిస్తాయి కాబట్టి ఆ పేరు సార్థక మయిందేమో ! పేరు చెప్పితేనే బండల గుండెలు పగిలి, భూమి గడ గడలాడే వంశము తాతది. దిగుడు బావులు త్రవ్వడం చెరువుకట్టలు వేయడం, మిట్టా గట్టా చదును చేసి భూమిని సాగు యోగ్యంగా చేయడం—అతనికి వంశానుగతంగా వస్తున్న పనులు. ఆ పను లలో రైతుకు కుడిభుజంగా నిలబడి ఆ పల్లెలో హాయిగా బ్రతుకుతూన్న ఓ చిన్న కుటుంబము తాతది.

పదిహేను సంవత్సరాలక్రిందట తిరుపతిలో పెద్ద అలజడి కలిగింది. పెద్ద పెద్ద ఇంజనీర్లు తల్లబద్దలు కొట్టుకున్నారు. 'ఇది కాని పనిలే!' అని సామాన్యజనం నోరు చప్పరించారు. ఇంతకూ ఏమిటా అలజడి అంటే—'తిరుమల కొండకు రోడ్డు వేస్తారట !" మానసికంగా భగవంతుని చేరుపోలేని మానవుడు దైవదర్శనార్థం శరీరాన్ని కష్టపెట్టి ఏడు కొండలు దాటడమెందుకని చేస్తున్న ప్రయత్నాన్ని తలకొక్క తీరుగా విమ ర్శించారు. అయినా, తాటాకుల చప్పుళ్లకు కుందేళ్లు బెదరలేదు. 'కూలీలు కావాలి' అన్న పిలుపు దేశం నలుమూలలా ప్రాకింది. గురప్ప చెవిని కూడ పడింది. గురప్ప ఆలోచించాడు. 'నిద్ర మొగంతో లేచి పొద్దు గూట్లో పడేదాక రెక్కలు విరుచుకుంటే, పొట్టుగింజలైతే ఓ కుంచడు, గట్టి గింజ అయితే ఓ అర్ధ కుంచడు ఇస్తారు. దానికి గూడ రైతు ఇంటిముందర చేతులు కట్టుక నిలబడాలి. రోడ్డుపని చేస్తే దినానికి రూపాయి పావలా కూలీ దొరుకుతుంది. హాయిగ బ్రతుకవచ్చు.' అని అనుకొన్నాడు. తన భార్యతో ప్రస్తావించాడు.

'ఎందుకే అంత దూరం పొయ్యేది. తూరు పుగా దిగబడిపోతే బతుకు తూర్పార పట్టినట్లయి పోయిందట ! ఇక బతికినన్నాళ్లు బతకపోయే దేముంది? పుట్టి పెరిగిన ఊళ్లో రాలిపోయే దాంతో సమానంలేదు లేమే !" అని ఎదురు తిరిగింది.

గురప్ప భార్య మాటను పెడచెవిని పెట్టాడు. 'కూలి బతుక్కు ఏవూరయితే ఏముంది ?' అని పెండ్లాన్ని పదేండ్ల కూతుర్ని వెంట దీసుకొని బాగ బ్రతకడానికి తిరుమల కొండకు బయలు దేరాడు.

గురప్ప భార్యతో సహా సరాసరి పనిలో చేరి పోయాడు. అడవి ఈత ఆకుతో ఓ చిన్న గుడిసె వేసుకొన్నాడు బొమ్మరింటి కాపురాన్ని ఆరంభిం చాడు. క్రొత్తలో ఏదీ మరీ క్రొత్తగా కనుపి స్తుంది. ఆ క్రొత్తదనంలో కష్టాలు గూడ క్రొత్త క్రొత్త స్వరూపాలనే మలుచుకొంటాయి. ఆ స్వరూపాలను 'ఏదో' గా భావించి మానవుడు సౌహార్ద్రంగా స్వాగతం చెపుతాడు. అందువల్ల గురప్పకు బ్రతుకు కాలప్రవాహంతో ఒడిదుడు కులు లేకుండా సాఫీగా సాగిపోతున్నట్లనిపించింది.

---

ఇంటియజమాని అద్దె కివ్వ దలచిన భాగాన్ని భీమ సేనానికి చూపుతున్నాడు. "ఇంతకు మునుపు ఇక్కడ ఉండి వెళ్ళిన వాళ్లు ఈ గదులన్నీ నానా కచటాగా ఉంచేవారు. మీకు పిల్లలా?"

"అబ్బే లేరండీ!"

"కుక్కలు, పిల్లులు పెంచరు కదా!"

"కాని సుష్టుగా భోజనం చేసిన తరువాత చుట్టలు కాల్చటం నా అలవాటు."

జి. వి. రామచంద్రయ్య (ఒంగోలు)

---

ఒకనాడు మధ్యాహ్నం గంట 'గణగణ' మ్రోగింది. కూలీలంతా పారలు, గడ్డ పలుగులు, ఎక్కడి వక్కడ పారవేసి భోజనానికి బయలుదేరారు తాము సాధారణంగా కూర్చునే చెట్లక్రింద కడి తింటున్నారు. గురప్ప కూడా భార్యతో సహా వచ్చి చింతచెట్టు క్రింద కూర్చున్నాడు అదో ! అల్లంత దూరాన కూతురు రంగవల్లి నెత్తిమీద బుట్టలో సంకటి తెస్తూ ఉంది. ఈలోపల గురప్ప పెళ్లాంతో మాటల్లో బడ్డాడు,

"పిల్లదానికి ఒళ్లు బలిసి పోతుందే ! నాలుగు రూకలు మిగుల్చుకొని తొందర్లో ఎవుడి చేతిలో నైనా పెట్టేయలిసిందే !"

"నువ్వూ నేనూ అనుకుంటే .... దేవుడు కన్ను తెరవాలి గాని !"

"నువ్వెప్పుడైనా చెప్పే ! ..., ఆడదానికి అసలు దూరం ఆలోచించే బుద్దే లేదు."

'ఆ ! అమ్మా !!!' అన్న ఓ చిరుకేక తరగని కన్నుల ద్వారా బయటకు నెట్టి పూడుకుంది గురప్ప భార్య. ఆ చిరుకేక గురప్పను ముందు వేయనీయలేదు కాని కదలం స్పృశించలేదు.

"లేకపోతే ఈ పెళ్ళెంత బాగుండేదో చూడు. సంపేరకు రెండున్నర రూపాయలు చేతిలో పుల్లన రాలుతాయి. మన పల్లెలో మామిడి గాడిద కష్టం గూడ లేదు. పస్తేనకు లోపల పనిలో మనాన్నిన పని లేదు. పొద్దునకి ముల్లు కొచ్చిం దంటే గొంటు కొట్టేస్తారు. తిండి తిని అన్న పని లేయటానికి సంచు గూడ దొరుకుతుంది. పొద్దు గూట్లో మునకక ముందే పని చాలిం చేస్తారు ఏదో నాలుగు రూకలు కూడబెట్టు కుంటే నాకేమే ! .... నా రంగమ్మ తల్లికి పూల రంగళ్ళు తేనా !"

గురప్ప ప్రస్తుత జీవిత ప్రకంప, భవిష్యత్ జీవిత ఆకాంక్ష విని ఆతని భార్య ఏదో బదులు చెప్పబోయేసరికి కూతురు రంగవల్లి సంకటి తట్టను తెచ్చింది. సాయంకాలం కమ్ముతోంది. ఆకుగొప్ప ప్రేపు కూతురు వచ్చిన్నీ 'అమ్మ రావుయ' మంటూ తిరుగుతున్నాయి.

అంతలో 'అమ్మా!' అన్న ఆర్తనాదాన్ని 'ధన్' మన్న శబ్దం అనుసరించింది. ఆ శబ్దం గురప్పను కలవరపెట్టింది. నాలుగు వైపులా దృష్టి సారిం చాడు. తిరుమల కొండకు పోయే దారిపక్కన ఒక యువకుడు పడిపోయాడు. చేతిలో అన్నం చేతిలో ఉండగానే గురప్ప పరుగు తీశాడు. చేతిలో సంకటి కూతురు చేతిలో పెట్టి గురప్ప ఆ యువకుణ్ణి పరీక్షగా చూసి ఎత్తుకున్నాడు. చింతచెట్టు క్రిందికి తీసుకొని పోయాడు. పై గుడ్డ క్రింద పరచి పడుకోబెట్టి ముంతలోని మంచినీళ్ల గుక్కెడు త్రాగించి, కొన్ని మొగంమీద చిలకరించాడు. ఆ కొద్దా గొప్పని గప్పుకునారంతో నుండి ఓ నవ్వుని మారులుగా, చైతన్యసహితంగా, పడినకొద్ది కళ్లు చురుకుగా కలిగాయి. గురప్ప సంతోష ముతో పొంగిపోయాడు.

అంతలో గంట కొట్టడం, గురప్ప దంపతులు అతనికి కావలసిన చేయూత కల్పించి, పనిలోకి వెళ్లడం జరిగింది. ఆ అపరిచిత యాత్రికుని వివరించేందు దని వానికి మాత్రం ఏం తెలుసు ?—

ఆ నాగరాకంతకుడి పేరు రంగడు, స్వగ్రామం 'పారకపల్లె' ప్రక్కన 'పోతులేరు'. అతని ప్రసవ ముతో ఎప్పుడు, ఏవిధంగా అయిన పెద్దాపో, అతనికే తెలియదు. చిన్నప్పటినుండి పోషించినవాడే పెరిగాడు వయస్సుతోపాటు పోషించినవారి సోదరి పెంచుకొంది. అంతలో ఆమెతో వేళకు నాలుగు మెతుకులు విదిలిస్తూ ఉండిన లోకం 'తాటిచెట్టంత పెరిగావే! ... పోయి పని చేసుకో రాదా !' అని దెప్పి పొడిచింది. దాంతో, నిరా శానిరాశ పొందిన కష్టాలను దేవునితో మొర పెట్టుకొందామని తిరుమల కొండకు బయలు దేరాడు.

రంగడు గురప్ప ఆదరణతో కోలుకున్నాడు. పెట్టినది తిని, చెప్పిన పని చేస్తూ మంచి పేరు సంపాదించుకున్నాడు. దాంతో రంగడు రంగవల్లి

మందగమనంలో అందగత్తెలు గోవిందరాజస్వామిని సేవించడానికి వెళుతున్నారు. ఎదురుగా వస్తున్న పద్మావతీ కళాశాల బస్సును 'ఢీ' కొంటుందని పించి, 'దైవవశాత్తు తప్పిపోయిందిలే' అనుకొంటూండే పోలీస్ వ్యాన్ చెవులు చిల్లులు పడే లా హారన్ మ్రోగిస్తూ స్టేషన్ వైపు పారిపోయింది. చావుతప్పి, కన్నులు లొట్టబోయినట్లయిన పద్మావతీ కళాశాల బస్సు గురప్పతాతను తొక్కుదామని పైకిబోయి 'పోనీలే !' అని దయతలచి వదలి ముందు కురికింది. రాముడు ఓత్తరపడి 'కెవ్వు' మని అరిచాడు. చిన్న గుంటలో వానకు నిలిచిన బురదనీరు ఎగిరి గురప్పతాతను పలకరించింది. అది జూచి బస్సులోని పడుచుదనం పరిహాస మాడింది. అందరి ముఖాల్లో దరహాసరేఖ గీచింది!

పారిపోయిన పోలీసు వ్యాన్ను ఒక గుంపు తరుముకొని పోయారు. పోలీస్ స్టేషను చుట్టూ గుమిగూడారు. అందరి ముఖాల్లో ఆతురత ద్యోతక మవుతూంటే కొందరి ముఖాల్లో బాధ వ్యక్తమవుతూంది. ఎగ్గొట్టుక వచ్చే ఏడుపును నోట్లో గుడ్డ దురికి, వూపిరి బిగబట్టి ఆపుకొంటూ ఆశ ముందుకు లాగుతూంటే నిరాశ వెనక్కు ఈడుస్తూంటే మధ్య ఉక్కిరిబిక్కిరవుతూ ఒక ఆలూ మగడు స్టేషన్ వైపు నడుస్తున్నారు.

"ఏంది కిష్టయ్యా ఇదంతా ?"

ప్రక్కన్నే నాలుగు చక్రాల సైకిలు రిక్షా మీద 'ఫాన్సీషాప్' యజమాని కృష్ణయ్య. అంగడి ముందు నిలబడి దినపత్రికలోని అక్షరక్షరాన్ని పట్టిచూచి వీధి రాజకీయాలు మాట్లాడడంలో మొనగాడు. రాముడికి 'పెద్దబాలశిక్ష' చెప్పిస్తూ ఉంటాడు అంగడివద్ద బేరం లేనప్పుడు. అందువల్ల కృష్ణయ్యమీద గురప్పతాతకు కాస్త గురి! బజారులో ఆ హఠాత్పరిణామానికి కారణం అడిగాడు అందుకే కాబోలు ! అదో ఆడ బోతాడుండారు. చూడు ఒక ఆలు మొగుడూ ! వాళ్ల కొడుకు పన్నెండేండ్ల పిల్లకాయ, ఒక కసుగందు గొంతు పిసికి వాడి మెడలో నగలు దొంగిలించినాడంట. అందుకోసరం వాణ్ణేదో ఇస్కూలుకు పంపిస్తుండారు. ఈపొద్దే వాణ్ణి తీసుకెళుతుండాలు కాబట్టి ఇరుగూ పొరుగూ చుట్టపక్కాలు చూడవచ్చినారు!"

కృష్ణయ్య మాటలు గురప్పకు వింతగా వినిపించాయి.

"ఏంది కిష్టయ్యా ? నీ మాటలు బలే సోద్దెంగా ఉండాయి. నగలు దొంగిలిస్తే జైల్లో తోస్తారు కానీ యాడైనా ఇస్కూలుకు పంపిస్తారా ?"

మైనరుడీరలేదు గదయ్యా ! అందుచేత జైలుకు పంపరు జడ్జి ఆక్టు ప్రకారం ఇస్కూలుకే పంపిస్తారు."

"అయితే ఆ యిస్కూల్లో పిల్లోణ్ణి ఏం చేస్తారు కిష్టయ్యా ?"

"ఏంచేస్తారు ? చదువు సంధ్య చెప్పిస్తారు. 'ఇకమీదటయినా బాగా బతకరా పిల్లోడా !' అని పంపించేస్తారు."

"ఈ ఆర్డు ఎవురేస్తారు కిష్టయ్యా ?"

"చెప్తి గదయ్యా జడ్జని !"

"జడ్జి యాడుంటాడు కిష్టయ్యా !"

"కోర్టులో ఉంటాడు"

"కోర్టు యాడుంది కిష్టయ్యా ?"

"నీ చిలక నడగవయ్యా చెప్తుంది ! .... పోనీ నీ కెందుకయ్యా ఈ సోదె అంతా ?"

"తెలుసుకుంటే తప్పేముంది చెప్పు కిష్టయ్యా!"

"అదేనయ్యా ! ఆ సింగిరిగుంట కింద ఉండాయి చూడు ! .... బిళ్ల యిండ్లు !"

"ఆఁ ! ఆఁ !!"

"అదే కోర్టంటే !"

అప్పుడప్పుడే వ్యాపిస్తున్న చీకటిలో ఓ కాంతి పుంజం 'తళుక్కున మెరసింది. గురప్పతాత అంగడి మూటగట్టాడు. రాముడు తోడుగా గూటికి బయలుదేరాడు. ఆ రాత్రి మఠం తిన్నెమీద పడుకున్నాడే గాని అతనికి నిద్ర పట్టలేదు. రాముడి భవిష్యత్తు, కృష్ణయ్య మాటలు "నీటిలో చేపల్లా మెదడులో ఈదుతున్నాయి. దొంగతనం .... జడ్జి ఆర్డు .... ఇస్కూలు !" వరుసగా ఒకదాని వెంబడి ఒకటి చుట్టూ ప్రదక్షిణం చేస్తున్నాయి. అతని చూపులు ఒక్కసారి వూరిమీద విరుచుకు పడ్డాయి. అదే రైల్వేస్టేషన్. అక్కడ్నే ప్రయాణంతో అలసిపోయి ఒళ్లు తెలియకుండా పడి నిద్రపోయే యాత్రికులు ! .... అదుగో ! వారి మెడల్లో కన్నులు మిరుమిట్లు గొలుపుతూ 'ధగధగ' మెరిసే బంగారు నగలు ! ఆ ప్రక్కనే చూపు మేరలో పోలీస్ స్టేషన్ ! .... గురప్పతాత ఆశగా అటు వైపు చూశాడు. సంతృప్తిగా నిట్టూర్చి రాముణ్ణి లేపాడు. నడిరేయి. సినిమా వదిలిన తరువాత 'హాలులా' ఉంది వూరు. రాముడికి నిద్రమత్తు వదలలేదు. తూలుతూ నడుస్తూంటే, చేయి బట్టి లాక్కుని గురప్పతాత స్టేషన్‌వైపు చరచరా వెళ్లిపోయాడు. మంచిని వూహించిన మనస్సుకు ముందు వెనుక లాలోచించవలసిన ప్రమేయం లేకపోయింది ! ......

---

**రెండు మంగలిషాపులు ఒకే వీధిలో ప్రక్కప్రక్కనేఉన్నాయి. ఒకరోజు ప్రొద్దున్నే మొదటి షాపుబయట ఒక బోర్డు ప్రత్యక్షమైంది. "క్షవరానికి రూపాయి ఎందుకు ఖర్చుచేస్తారు? మేము అర్ధరూపాయికే చేస్తాం!" అని దానిమీద రాసివున్నది. మరో రెండుగంటలకు "అర్ధరూపాయి క్షవరాలు మరమ్మతు చేస్తాం?" అని హామీఇస్తూ ప్రక్క షాపు బయట ఇంకొకబోర్డు వెలిసింది!**

కె. జనార్దనరావు (కాచిగూడా)

---

మిట్టమధ్యాహ్నం. ఎండ తీసి కాస్తూంది. సింగిరి గుంటలో మురికినీటి కంపు తెంపులు తెంపులుగా వస్తూవుంది. కోర్టు ఆవరణలో సుంకిరేసి చెట్ల నీడలో జనం మందలు మందలుగా కూర్చుని ఉన్నారు. పొలాల దగ్గర కట్టిన దిష్టిబొమ్మల్లాగ ఒక్కొక్క గుంపు దగ్గర ఒక్కొక్క వకీలు శివతాండవ మాడుతున్నాడు. బోనులో చిట్టిలుకలా రాముడు కోర్టు బోనులో నిలబడి మినకరిస్తున్నాడు. ఎవరికంట బడకుండా గురప్పతాత ఒక మూల ఒదిగి కూర్చొని గుడ్లప్పగించి చూస్తున్నాడు. రాముణ్ణి శతవిధాల ప్రశ్నించిన 'పబ్లిక్ ప్రాసిక్యూటర్' ప్రత్యుత్తరం లేకపోయేసరికి విసిగిపోయాడు.

"ఏసిన పుల్లదాటలేదు కన్నోరు! ఎంత మంచోడు !!"—

గురప్పతాత మనస్సులోవి గుట్టు అనుకోకుండా బైటపడింది. ఎవరైనా విన్నారేమో యని 'ఉలిక్కి' పడ్డాడు. భయం భయంగా చుట్టూ చూసి ఎవ్వరూ లేకపోయేసరికి గుండె దిటవు చేసుకున్నాడు.

'ఇక అడుగవలసిం దేమీ లేదంటూ' పబ్లిక్ ప్రాసిక్యూటర్ తనస్థానంలో కూర్చున్నాడు. అందరి దృష్టి న్యాయాధికారి వైపు మళ్లింది. కలంపుల నొసటి కానించి కన్నులు మూసుకొని ఒక్క క్షణం ఆలోచించాడు జడ్జి !

"ముద్దాయి పసిపిల్లవాడు. ఈ దొంగతనం ఉద్దేశపూర్వకంగా చేయబడినట్లు మాకు తోచడం లేదు. ముద్దాయి తరపున బాధ్యత వహించువారెవ్వరూ లేనందున ముద్దాయి శ్రేయస్సు దృష్ట్యా 'బోస్టల్ స్కూలుకు' పంపిస్తున్నాము."

తీర్పుచెప్పి జడ్జి వెళ్లిపోయాడు. పొంచి ఉండిన పోలీసులు 'రాముణ్ణి' లాక్కొచ్చి పోలీసు వ్యాన్‌లో పడేశారు. గురప్పతాత కోరిక నెరవేరింది ! .... కానీ, తన మనుమడు ! తన చేతుల మీదుగా పెరిగి, తన గుండెలమీద నిదురించిన బాలుడు! తన్ను శాశ్వతంగా వదిలిపోతున్నాడు. గురప్ప కనుగ్రుడ్లు నిండుకొన్నాయి. త్రుంచివేయలేని బాంధవ్యం కడసారిగ పలకరించమని ముందుకు లాగింది. గురప్ప పరుగెత్తుకుంటూ వచ్చి రాముని కంట పడ్డాడు. రాముడు 'తాతా !' అని అరుస్తూ పైకి లేచాడు. పోలీస్‌వ్యాన్ ఒక్క కుదుపులో కదలింది. ఆ కదలికకు తట్టుకోలేని రాముడు అడ్డంగా వలలా అల్లిన కమ్ములమీద బోర్ల పడ్డాడు.. తలకు మంచి దెబ్బ తగిలింది. తాత కడుపు రగిలింది. కళ్లల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి. చేతులుచాచి 'బాబూ!' అంటూ ముందు కురకబోయాడు. పరిస్థితులమాట అటుంచి, తన కాళ్లే తనమాట వినలేదు. రాయి తగిలి బోర్ల పడ్డాడు. తాత తేరుకొని మెల్లగా పైకి లేచే సరికి పోలీస్‌వ్యాన్ లేపిన దుమ్ము అప్పుడప్పుడే అణగిపోతూంది. చంకన పంజరం బారెడు కవతల పడిఉంది. కదలలేక కదిలి పంజరం చేతికి తీసుకొన్నాడు. పంజరం ఖాళీ !....

విసురకపోయి పడడంతో పంజరం తలుపు తెరచుకుంది. చిలుక హైస్కూలు ఆవరణలోని మ్రానిమల్లె చెట్టెక్కి కూనిరాగాలు తీస్తూంది. ఒకసారి పంజరంవైపు మరొకసారి చిలుక వైపు దీనంగా చూశాడు తాత. బోసిగా నవ్వుకొన్నాడు. ఏమనుకొనిందో ఏమో చిలుక ! రెపరెప రెక్కలల్లార్చుకొంటూ వచ్చి తాత ముంజేతిమీద వాలింది. ఒక్కక్షణం స్వేచ్ఛాజీవితానంతరం ! తాత ఉప్పొంగిపోయాడు. ఉప్పెనలా పొంగి వచ్చిన ఉత్సాహపు ముద్దులతో చిలుకను ముంచివేశాడు. గువ్వ గూటిలోని కెళ్లింది ! ....